నేటి దినపత్రిక

17వ వసంతంలోకి..

# సూర్య

ఎన్టీఆర్ - కృష్ణా

గురువారం 1 ఆగస్టు 2024 | పేజీలు 8





## అవకాశాలను..
# అందిపుచ్చుకోండి

- జీవితంలో ఎదగాలంటే కంఫర్ట్ జోన్ వదలాలి..
- చిరుద్యోగం నుండి పారిశ్రామికవేత్తలుగా ఎదిగినవారే ఆదర్శం..
- జాబ్ మేళాలో 52 మందికి ఉద్యోగ అవకాశాలు..
- జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** యువతకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని చిన్నచిన్న ఇబ్బందులను అదిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థానాన్ని సాధించవచ్చునని చిరుద్యోగం నుండి పారిశ్రామికవేత్తలుగా ఎదిగినవారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన నిరుద్యోగ యువతకు సూచించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కు చెందిన ఎస్‌కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెంట్ కెఎల్ గ్రూప్ వారి సౌజన్యంతో అమెజాన్ మిగతా 2లో



## నిరంతర పర్యవేక్షణ అవసరం

- ఆగస్టు 5 కల్లా అన్న క్యాంటీన్ల పనులు పూర్తి కావ్వాలి
- వాహనాలను అందుబాటులో ఉంచి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచండి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

2

# బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



## మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగినపూడి బీచ్‌ను పూర్తిస్థాయి సౌకర్యాలతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని, త్వరలో పూర్తిగా ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం ఉదయం ఆయన అధికారులతో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించి, మౌలిక వసతుల కల్పన, బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014-2019 నాటి టిడిపి ప్రభుత్వ పరిపాలనలో మంగినపూడి బీచ్‌కు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రహదారులు, బీచ్ పరిసర ప్రాంతాలను మెరక చేయడం వంటి అభివృద్ధి పనులు చేశామని, తర్వాత వచ్చిన ప్రభుత్వం బీచ్ అభివృద్ధిని కొనసాగించడం కాకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీచ్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బీచ్ లో ప్రైవేట్ భాగస్వామ్యంతో రిసార్ట్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర కార్యకలాపాల 2

# ఉపాధి పనులతో భూగర్భ జలాల పెంపు



- ప్రతి ఒక్కరికి ఉపాది హామి ద్వారా పని కల్పిస్తున్నాం..
- జిల్లాలో ఉద్యాన తోటలకు 288 పంట కుంటల నిర్మాణం..
- జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జాతీయ ఉపాధి హామి పథకం కింద పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తున్నామని జిల్లాలో ఉద్యాన రైతుల సౌకర్యార్థం ఉద్యాన తోటలలో 288 పంట కుంటలు నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. సృజన తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మైలవరం మండలం పుల్లూరు గ్రామ సమీపంలో ఉల్లిబోయిన సోమయ్యకు చెందిన మామిడి తోటలో నిర్మిస్తున్న పంట కుంటను బుధవారం జిల్లా కలెక్టర్ డా.జి. సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామి పథకం ద్వారా పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 82 లక్షల పని దినాలను కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 60 లక్షల పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. ఉపాధి హామి పనులలో భాగంగా అమృత సరోవర్ చెరువుల తవ్వకం, పంట కుంటల నిర్మాణం, కందకాల తవ్వకం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్టక్చర్ల నిర్మాణం, కమ్యూనిటీ సోప్ పిట్ల నిర్మాణం, చెరువు, కాలువ గట్లపై మొక్కల పెంపకం పనులను చేపట్టి కూలీలకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన రైతుల సౌకర్యార్థం తోటలలో పంట కుంటల నిర్మాణం చేపట్టామన్నారు. జిల్లాలో 447 పంట కుంటల నిర్మాణానికి అనుమతులు మంజూరు కాగా ఇందులో 288 పంట కుంటల నిర్మాణాన్ని చేపట్టి 80 నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క పంట కుంట పై భాగంలో 9 మీటర్ల పొడవు-వెడల్పు, లోపలి భాగం 5 మీటర్ల పొడవు- వెడల్పు 2 మీటర్ల లోతు విస్తీర్ణంలో నిర్మించడం జరుగుతుందని ఒక్కొక్క పంట కుంట నిర్మాణానికి 150 పని దినాలు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. పంట కుంటల నిర్మాణం వలన కురిసిన వర్షపు నీటిని రైతులు నిల్వ చేసుకుని మొక్కల పెంపకాన్ని ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాలకు మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో పాటు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించి సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. విద్యుత్ దీపాలు, సెక్యూరిటీ ఏర్పాటు చేసి బీచ్ సందర్శన సమయాలను పొడిగిస్తామని, అదేవిధంగా సందర్శకులకు బీచ్ లో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఉండేందుకు ఫ్లోటింగ్ రోప్స్, రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ రూపొందించిన అనంతరం అవసర మైన నిధులను సమకూర్చుకున్న వెంటనే మూడు నుంచి ఆరు నెలల్లో పూర్తి గా ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ సమావేశంలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చీఫ్ ఆర్కిటెక్చర్ కిరణ్, పర్యాటకశాఖ జిల్లా అధికారి జి రామ లక్ష్మణరావు, ఇంచార్జ్ తహసిల్దార్ సౌజన్య, వీఆర్వో గణేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులతో భూగర్భ జలాల పెంపు



ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మల్లె, గులాబి పూల తోటలు, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి దా నిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల తోటలు పం డించే ఉద్యాన రైతులు పంట కుంటల (ఫాంపాండ్ )ను నిర్మించుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ డా. సృజన తెలిపారు. పంట కుంట పరిశీ లనలో కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ జె. సునీత, డిపివో యన్.వి. శివ ప్రసాద్ యాదవ్, యపిడివో పి. శ్రీనివాసరా వు, ఏపివో వెంకటేశ్వరరావు, ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి, ఇంజనీరిం గ్ కన్సల్‌టెంట్ వంశీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మండలి పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండల పరిధిలోని వేకనూరు జనసేన పార్టీ నాయకులు మాదివాడ ఏడుకొండలు ( చింతాల్ ఏడుకొండలు) ఇటీవల మృతి చెందారు. బుధవారం వారి కుటుంబ సభ్యులను అవనిగడ్డ ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ పరామర్శించి మాట్లాడారు. ఏడుకొండలు మృతికి తమ ప్రగాఢ సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారికి అండగా ఉంటామని మాదివాడ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుడివాక శివరావు, ఉపసర్పంచ్ తుంగల మురళీకృష్ణ, గ్రామ పెద్దలు తుంగల రాజేష్, మాదివాడ కుటుంబరావు, మాదివాడ నారాయణ, వరికూటి పార్థసారధి, మాదివాడ సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకోండి




(మొదటిపేజీ తరువాయి)

సంస్థలో ఉద్యోగాల భర్తీ కి బుధవారం గొల్లపూడిలోగల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ డా.జి. సృజన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత వారికి ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలుగుతారన్నారు. యువత నివాసానికి సమీపంలోనే ఉద్యోగాలు పొందలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే తాను ఎంచుకున్న కంఫర్ట్ జోన్‌ను విడనాడాల్సిన అవసరం ఉందన్నారు. కష్టాల నుండే సుఖాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. చిన్న చిన్న ఇబ్బందులను అదిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నారు. జీవితంలో సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చిరుద్యోగిగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన సూచించారు. కెఎల్ గ్రూప్ అమెజాన్ సంస్థ ప్రతినిధి రమణ మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో కార్యకలాపాలు వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నారన్నారు. నెల్లూరు సమీపంలో తడ వద్ద గల తమ సంస్థలో ఉద్యోగ అవకాశలను కల్పించాలని ఆలోచన ఉందని ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ కోరిక మేరకు గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. తమ సంస్థలో అసోసియేట్ ఉద్యోగానికి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఇంగ్లీష్ భాషను చదివి అర్థం చేసుకునే పదవ తరగతి ఇంటర్, డిగ్రీ చదువు కున్న వారిని ఎంపిక చేస్తామన్నారు. ఎంపికై ఉద్యోగంలో చేరిన వారికి కంపెనీ సమీపంలో హాస్టల్‌లో నామమాత్రపు రుసుముతో వసతి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. హాస్టల్ నుండి సంస్థ కార్యలయం వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. వారానికి ఐదు రోజులు పని దినాలు ఉంటాయని అదనపు పని దినానికి రోజుకు 1275 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. రోజుకు రెండు షిఫ్టులు ఉంటాయని ఏదో ఒక షిఫ్టులో పని చేయవలసి ఉంటుందన్నారు. ఎంపికైన గిరిజన యువత పికింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడిరగ్,అన్‌లోడిరగ్ వంటి పనులను నిర్వహించవలసి ఉంటుందని ఇందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జాబ్ మేళాకు 66 మంది నిరుద్యోగ గిరిజన యువత హాజరు కాగా అర్హత కలిగిన 52 మందిని ఎంపిక చేయడం జరిగిందని నిర్వహకురాలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీత తెలిపారు. ఈ జాబ్ మేళాలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## యార్లగడ్డ చొరవతో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ



**గన్నవరం, జూలై 31, మేజర్ న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో మల్లవల్లి పారిశ్రామిక వాడ కు మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే ఆయన మలవల్లి పారిశ్రామికవాడ లో పూర్తిస్థాయి పరిశ్రమల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భా గంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో మల్లవల్లి పారిశ్రామికవాడలో పర్యటించి పారిశ్రామికవేత్తల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువె ళ్లారు. అనంతరం పారిశ్రామికవాడలోని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించి పరిశ్రమలు ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూములు పొందిన పారిశ్రామికవేత్తలతో పలు దఫాలుగా సమావేశమై మల్లవల్లి లో పరిశ్రమ లు ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ బొల్లారంలోని పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమైన యార్లగడ్డ గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు కు ముందుకు రావాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని వారికి హామీ ఇచ్చారు. పారిశ్రామికవాడ అభివృద్ధి కి యార్లగడ్డ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమయి పరిశ్రమ ల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన కోసం గతంలో భూములు పొందిన పారిశ్రామికవేత్తలను తిరిగి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరలు తగ్గిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్లవల్లితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సియం ప్రకటించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలోని సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.

# నిరంతర పర్యవేక్షణ అవసరం









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు సురక్షిత మైన తాగునీటినే సరఫరా చేసేటట్టు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, బుధవారం ఉదయం డాక్టర్ కె ఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ – విద్యధరపురం, హెచ్ బి కాలనీ, గాంధీజీ మహిళా కళాశాల దగ్గర జరుగుతున్న అన్న క్యాంటీన్ల పునః నిర్మాణ పనులను ఆగస్టు 5 కల్లా, అన్ని వసతులతో, పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి హనుమాన్ పెట్టలో గల వెహికల్ డిపోను సందర్శించి పరిశీలించారు. పారిశుద్ధ నిర్వహణలో వాడుతున్న ప్రతి వాహనం అందుబాటులో ఉంచాలని, మరమతుల్లో ఉన్న వాహనాలను సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైతే ఇంకొన్ని వాహనాలను పెంచి పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, యస్ ఈ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి శుక్లాలు అంధత్వానికి ప్రధాన కారణం

### నిపుణులైన వైద్యుని పర్యవేక్షణలోని శస్త్ర చికిత్స



**విజయవాడ మేజర్ న్యూస్ :** అంధత్వానికి ప్రధాన కారణంగా కంటి శుక్లాలే నిలుస్తున్నాయని, కంటి శుక్లాల శస్త్ర చికిత్స నిపుణులైన నేత్ర వైద్యుని పర్యవేక్షణలోనే జరగాలని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ ఉమా యోగేష్ తీగలే తెలిపారు. ఈ మేరకు విజయవాడలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో బుధవారం కంటి శుక్లాలు, చికిత్సలు, అందత్వం అనే అంశంపై జరిగిన వైద్య సదస్సులో డాక్టర్ మాట్లాడుతూ శుక్లాలు ప్రధానంగా కంటిలో వయసు సంబంధిత మార్పుల వల్ల కలుగుతాయన్నారు. మధుమేహం, మూత్రపిండ వ్యాధి, గ్లాకోమా, కంటి గాయాలు, ఇన్ఫెక్షన్లు, కంటి లోపల వాపు, ఓవర్ ది కౌంటర్ మందులు, ధూమపానం యొక్క దీర్ఘకాలం కూడా కంటిశుక్లం అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. జన్యుపరమైన లేదా జీవక్రియ లోపాలు, ఇన్ఫెక్షన్లు లేదా గాయం కారణంగా శిశువులు లేదా చిన్న పిల్లలలో కూడా కంటిశుక్లం సంభవించవచ్చునని, పిల్లలలో, లక్షణాలు కంటిలో తెల్లగా కనిపించడం (ల్యూకోకోరియా), మెల్లకన్ను కనుబొమ్మల అసంకల్పిత వణుకు వంటివి కలిగి ఉండవచ్చునన్నారు. స్టెరాయిడ్లను కలిగి ఉన్న ఓవర్-ది-కౌంటర్ మందులు కంటిశుక్లాలకు కారణమవుతాయని, ప్రజలు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను ఉపయోగించినప్పుడు, వారు తెలియకుండానే స్టెరాయిడ్ మందులకు గురవుతారన్నారు. ధూమపానం లేదా నమలడం రూపంలో పొగాకు ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల కూడా కంటిశుక్లం ఏర్పడుతుందన్నారు. అనుభవజ్ఞుడైన నేత్ర వైద్యుడిచే కంటిశుక్లం శస్త్రచికిత్స చేయించడం చాలా ముఖ్యం అని, ఒక అనుభవజ్ఞుడైన నేత్ర వైద్యుడు శస్త్రచికిత్స సమయంలో తలెత్తే సమస్యలైన కంటి అనాటమీ లేదా అధునాతన కంటిశుక్లం వంటి సమస్యలను ఎదుర్కోగలుగుతారని చెప్పారు.

# రియల్ మీ 13 ప్రో సిరీస్ 5జీ ఆవిష్కరణ

**అల్ట్రా క్లియర్ కెమెరా తో పాటు ఏఐ**

**రియల్ మీ వాచ్ ఎస్ 2, రియల్ మీ బడ్స్ టీ 310**

**ధరలు వరసగా రూ. 23,999, రూ.4,499, రూ.2,199**

**విజయవాడ, జూలై 31, మేజర్ న్యూస్ :** భారత యువత కు రియల్ మీ అనేది అత్యంత పేరుగాంచిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్. అది ఈరోజు దాని స్మార్ట్‌ఫోన్, ఏ ఐ ఓ టి పోర్ట్‌ఫోలియో లో అత్యంత మెరుగైన ఉత్పత్తులను ప్రకటించింది. అత్యంత మెరుగైన రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి, రియా, మీ స్వచ్ఛ ఎస్ 2, రియల్ మీ బడ్స్ టి 310 అనేవి ప్రవేశ పెట్టబడినవి. రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి రెండు మోడల్స్‌లో రియల్ మీ 13 ప్రో ం 5 జి, రియల్ మీ 13 ప్రో 5 జి లో అందుబాటులో ఉంటుంది.దానిలో అల్ట్రా క్లియర్ కెమెరాతో పాటు ఏ ఐ ఉంటుంది. అది ఎక్కడా చూడని కెమెరా టెక్నాలజీతో పాటు ఆకర్షణీయమైన డిజైన్‌ని అందిస్తుంది. అది అత్యుత్తమమైన క్లాడ్ మోనెట్ టెక్నాలజీ తో ప్రేరేపించబడినది. మధ్యస్థ హి ఎండ్ స్మార్ట్ ఫోన్ మార్కెట్ లో అగ్ర సంస్థ గా మారాలనే గమ్యంతో ఉంది అని రియల్ మీ ప్రకటించింది. ఈ గమ్యం మూడు ముఖ్య ప్రదేశాలలో అనగా అత్యధిక మెమొరీని కల్గి ఉండడాన్ని, నాణ్యత యొక్క అప్డేట్‌ని, ఏఐయుఖ పేరుగాంచిన ప్లాన్ వల్ల తెలుస్తుంది. ఒక టెక్ బ్రాండ్‌గా అది యువ వినియోగదారుల అవసరాలను చక్కగా అర్థం చేసుకుంటుంది. రియల్ మీ ప్రతి భవిష్యత్తు నంబర్ ప్రో సిరీస్ ని 512 మెమొరీ ఎంపిక ని అందిస్తుంది అనే నమ్మకాన్ని ఇస్తుంది.

ఇది డెమొగ్రాఫిక్ డిమాండ్ ల యొక్క ఊహాలను చేరుకుంటుంది. దాని ఉత్పత్తుల మన్నిక ని మెరుగుపర చడానికి రియల్ మీ ప్రతి భవిష్యత్తు నంబర్ ప్రో సిరీస్ ఫోన్ ఐ పి 65 నీరు, దూళి నియంత్రణ తో వస్తుంది అని నిర్ధారిస్తుంది. "రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి, రియల్ మీ బడ్స్ టి 310, రియల్ మీ వాచ్ ఎస్ 2 ని ఈరోజు ప్రవేశపె ట్టడానికి మేము చాలా ఆతృత తో ఉన్నాము.యువ వినియోగదారుల అవసరా లను అర్థం చేసుకుంటూ జూన్ లో మేము నెక్స్ట్ ఏ ఐం యు ఐ పాపులరైజర్ ప్లాన్ ని ప్రకటించాము. అది రాబోయే మూడు సంవత్సరాలలో సుమారు 100 మిలియన్ల వినియోగదారులకు తరవాతతరం ఏఐ అనుభవాలను అందించడా నికి సహాయపడుతుంది. రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి యొక్క లాంచ్‌తో ఈ కళ ని నిజం చేసుకోవడానికి వడో ముందు అడుగు వేస్తోంది. దీని అల్ట్రా క్లియర్ కెమెరా పవర్‌తో రియల్ మీ ఆధునిక ఏ ఐ సమర్థ్యాలను అందిస్తుంది. దీని ద్వారా వినియోగదారులు మెరుగైన ఫోటోగ్రఫీ అనుభవాన్ని పొందవచ్చు. రియల్ మీ బడ్స్ టి 310, రియల్ మీ వాచ్ ఎస్ 2 మీ నిబద్ధత ని మరింత మెరుగుపరుస్తాయి, అవి అత్యధిక నాణ్యతని, టెక్నాలజీని అందిస్తాయి. ఈ కొత్త జోడనలు మీఎఐఓటి పోర్ట్‌ఫోలియోని మెరుగుపరుస్తాయి. మేము ఏ ఐఓటి విభాగం యొక్క పరుదులను వర్ధించడం కొనసాగిస్తాము. ఆధునిక, ఎక్కువ నాణ్యతని అందించే ఉత్పత్తులను తయారు చెయ్యడం కొనసాగించాలి అను కుంటున్నాము తద్వారా మా వినియోగదారులకు అత్యధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందిస్తాము అల టెక్నాలజీ తో సాధ్యమయ్యే వాటిని సాధించాలి. భారత దేశ వినియోగదారులకు మెరుగైన స్మార్ట్‌ఫోన్ అనుభవాలను అందించడానికి రియల్ మీ భాగస్వామ్యం కొనసాగిస్తాము అనే ఆలోచన తో ఉన్నాము," అని క్వేల్కాం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కంప్యూట్, ఎక్స్ ఆర్ వ్యాపార అధినేత సౌరభ్ అరోరా అన్నారు.

"వివిధ చర్యలను చక్కగా నడపడా నికి ఉపయోగపడే సౌకర్యవంతమైన ఏఐతో కూడిన, చక్కని కనెక్టివిటీ ని అందిస్తుంది, స్నేప్డ్రేగన్ 7 ఎస్ జెన్ 2 మొబైల్ ప్లేట్ఫాం అంచనాలకు మించి వివిధ రకాల యూజ్ కేసులను రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి మొబైల్ ప్లేట్ఫాంకి ఉత్పత్తి, వినోద అవసరాలను తీర్చడానికి అంటే గేమింగ్, ఆకర్షణీ యమైన ఫోటోలను, వీడియోలను, ఇతర వినోద అవసరాల కోసం వినియోగ దారులకి ఉపయోగపడుతుంది." రియల్ మీ 13 ప్రో ం 5జి అక్కడా చూడని విలువని, నిబద్ధతని అందిస్తుంది, అది చక్కని ఫ్లాగ్ స్టాండర్డ్స్ ని అందిస్తుంది. డ్యూయల్ 50ఎంపీ సోనీ ఏ ఐ కెమెరాలతో పరిశ్రమలో మొదటి ఏఐ ఫోటోగ్రఫీ ఆర్కిటెక్చర్ ని, హైపర్ ఇమేజ్ కెమెరా సిస్టమ్‌ని అందిస్తుంది. ఇది స్పష్టమైన ఆల్ట్రా షూటింగా అనుభవాన్ని అందిస్తుంది. ఇది బోస్టన్ వారి మ్యూ జియం ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(ఎంఎఫ్ ఏ) యొక్క భాగస్వామ్యంతో విభిన్న డిజైన్‌ని అందిస్తుంది. ఇది అగ్ర ఇంప్రెషన్ మాస్టర్ యొక్క ప్రేరణని తీసుకుంటుంది. ఇది క్లాడ్ మోనెట్ యొక్క వర్ణనని కొత్తతరం యొక్క మెరుగైన స్టైల్‌లో అందిస్తుంది. ఏఐ సమర్థ్యాల యొక్క పరిచయంతో రియల్ మీ 13 ప్రో ం 5 జి చక్కని వినియోగదారుని అనుభవాన్ని అందిస్తుంది. అలా వినియోగదారులు పరికరం తో వ్యవహరించే తీరును మారుస్తుంది. రియల్ మీ 13 ప్రో ం 5 జి రెండు ఆకర్షణీయమైన రంగులలో అనగా మోనెట్ గోల్డ్, ఎమరాల్డ్ గ్రీన్ రంగులలో, మూడు స్టోరేజ్ రకాలలో 8GB+256GB 29,999 రూపాయలకు, 12GB+256GB 31,999 రూపాయలకు, 12GB+512GB 33,999 రూపాయ లకు రియల్ మీ డాట్ కామ్, ఫ్లిప్కార్ట్, ఇతర ముఖ్య చేనల్స్‌లో అందుబాటులో ఉంటుంది.

## ఎమ్మెల్యేని కలిసిన బాపు శిష్యుడు సురేష్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌ను ప్రఖ్యాత చిత్రకారుడు, దివంగత బాపు శిష్యుడు సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జయంతిని పురస్కరించుకుని వెంకట కృష్ణారావు- ప్రభావతి దంపతుల చిత్రపటాన్ని బుధవారం మండలి స్వగృహంలో మండలి దంపతులకు బహుకరించారు. ప్రఖ్యాత చిత్రకారుడు బాపు శిష్యుడు, నర్సాపురం పట్టణానికి చెందిన చిత్రకారుడు, కళారత్న బిరుదాంకితులు కదలి సురేష్, విజయవాడన గ్రామ అధినేత మొవ్వ రామకృష్ణలు చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వీరిని మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన మండలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అవనిగడ్డ ఎం.ఎల్.ఎ మండలి బుద్ధ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిధిలోని వేకనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం మండలి బుద్ధప్రసాద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి, అక్కడ సిబ్బందితో మాట్లాడి పి. హెచ్.సి అవసరాలను తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని మండలి వైద్య సిబ్బందికి సూచించారు. పాము కాటు మందుల స్టాక్, రెగ్యులర్ మందుల స్టాక్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి. హెచ్.సిలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి చిన్నారులకు రెగ్యులర్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుంగల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

**జేసీ ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రవాణాశాఖలో నెలకొన్న అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి బుధవారం ఆయన ఒక లేఖ రాశారు. రాష్ట్ర రవాణాశాఖలో అక్రమాలకు అంతేలేదని వివరిస్తూ, రవాణాశాఖ ప్రధాన కార్యాలయం నియామకంలో జూనియర్ అసిస్టెంట్ మనోజ్ అనే వ్యక్తి ఉద్యోగంలో చేరారని, అతను పరీక్ష రాయకుండానే డిగ్రీ ధ్రువీకరణం సంపాదించి పదోన్నతి పొందారని ఆ లేఖలో ఫిర్యాదు చేశారు. దీనికి అప్పటి అసిస్టెంట్ సెక్రటరీ మణికుమార్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమా శ్రీ, అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ ప్రసాద్ రావు మాజీ రవాణా కమీషనర్ పీఎస్ఆర్ ఆంజనేయులు అనుంగ శిష్యులు వీరు, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారని పేర్కొన్నారు. వారంతా ప్రలోభాలకు అడ్డగోలుగా పదోన్నతులు కల్పించారన్నారు. గతంలోనే ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు.ఈ ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయపాన చేసుంటే, మంత్రి నారా లోకేశ్ దృష్టి తీసుకెళ్లినట్లు జేసీ ప్రభాకర్‌రెడ్డి గుర్తుచేశారు. ఎక్కడ్కైనా చిన్న అధికారి తప్పు చేస్తే..వారికంటే ఉన్నతాధికారిని విచారణాధికారిగా వేస్తారని వివరించారు. ఈ విషయంలో జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌పై కింద స్థాయి అధికారిని విచారణాధికారిగా నిర్వహించడం అర్థరహితమని తెలిపారు. తక్షణమే అవినీతి వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చిట్టిపిళ్లారయ్య ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని చిట్టిపిళ్లారయ్య ఆలయంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలనకు ఆటంకాలు లేకుండా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పంట కాల్వ పూడికతీత పనులు ప్రారంభం



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు ఈస్ట్ ఛానల్ 14వ నెంబర్ పంట కాలువ పూడికతీత పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు బుధవారం ప్రారంభించారు. పూడికతీత పనులను ఇరిగేషన్ డి ఈ రవి కిరణ్, ఏ ఈ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ ఆదేశానుసారంగా ఈ పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వేకనూరు రక్షిత మంచినీటి పథకం, ఓవర్ హెడ్ ట్యాంక్, ఫిల్టర్ బెడ్స్ ను మండలి బుధవారం పరిశీలించి మాట్లాడారు. 60 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ఈ పథకం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండలి చెప్పారు. మైక్రో ఫిల్టర్స్ ఏర్పాటు ద్వారా సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు మండలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈఈ పాలచర్ల సత్యనారాయణ, ఎఈ భోగాది జగత్, ఉపసర్పంచ్ తుంగల మురళీకృష్ణ, గ్రామ ప్రముఖులు తుంగల రాజేష్, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో శానిటేషన్ పనులు పరిశీలన

**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:** పట్టణములోని 14 వ వార్డు లో బుధవారం నాడు ఇంచార్జ్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె హేమ మాలిని, వార్డు కౌన్సిలర్ కామసాని సత్యవతి పర్యటించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దోమల నివారణకు వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనులను కమిషనర్‌ని అడిగి తెలుసుకున్నారు. వెక్టార్ కంట్రోల్ మేథడ్ ప్రకారం వార్డులలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాలలో పెరుగుతున్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని వార్డు కౌన్సిలర్ వారు సూచించారు. వారి సూచనల మేరకు నోటీసులు జారీ చేయవలసినదిగా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రణాళిక బద్దంగా దోమల మందు పిచికారిని నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్‌కి ఇరువైపులా పెరుగుతున్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సచివాలయ సిబ్బంది, సీనియర్ పాల్గొన్నారు. నాయకులు వెంకటరమణ, బీజేపీ నాయకులు కేదార్నాథ్ శర్మ పాల్గొన్నారు.

## యూనివర్సల్ యోగ సెంటర్ ప్రారంభోత్సవం



**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:** పట్టణంలో చందర్లపాడు రోడ్ లో ఫ్లేవర్స్ మల్టీ క్యూసైన్ రెస్టారెంట్ వద్ద యోగ గురువు గాడిపర్తి సీతారామారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ యోగా సెంటర్‌ను ఎస్పై పండు దొర బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు గాడి పర్తి సీతారామారావు మాట్లాడుతూ యోగా చేయటం వలన మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యస్పై పండు దొర మాట్లాడుతూ ఈ హైటెక్ యుగంలో ప్రతిరోజూ ఉదయం ఒక గంట సేపు యోగా చేయడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగా క్లాసులు ప్రతి రోజు మొదటి బ్యాచ్ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు రెండవ బ్యాచ్ 7 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 6 నుండి 7 వరకు యోగా క్లాసులు నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. గ్రూపు, పర్సనల్,ఆన్లైన్ క్లాసులకు 9603022042 నెంబర్ కు సంప్రదించ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పీడీ



**నందిగామ, జూలై 31,మేజర్ న్యూస్:** మండలం లోని రాఘవాపురం గ్రామంలో పాఠశాలలో అంగనవాడి కేంద్రాలను బుధవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారిణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, మురుగునీరు నిలువ ఉండకుండా పారుదల అయ్యేలా, గ్రామాల్లో చెత్తాచెదారం ఎరువు దిబ్బలు తొలగించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను ప్రత్యేక అధికారిని ఉమాదేవి సందర్శించి మధ్యాహ్న భోజన పథకం పనితీరు విద్యార్థుల హాజరు శాతం, విద్యా బోధన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భాగ్య రేణుక, సూపర్వైజర్ వెంకట రావమ్మ, గ్రామ సర్పంచ్ పెసరమల్లి సురేష్, కార్యదర్శి రాంజీ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య దృష్ట్యా మున్సిపాలిటీకి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు





**పెడన, మేజర్ న్యూస్ :** ప్రజా ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని పురపాలక సంఘానికి శానిటేషన్కు సంబంధించిన నిధులు మంజూరి చేసినందుకు స్థానిక శాసనసభ్యులకు సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సీనియర్ కౌన్సిల్ సభ్యుడు కటకం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్ అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలోని 23 అంశాలను మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఇది ఇలా ఉండగా ఎజెండాలోని 11వ అంశానికి సంబంధించిన దానిపై జనసేన కౌన్సిల్ సభ్యురాలు అభ్యంతరం తెలిపారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సమాధానం చెబుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే అత్యవసరం అవటంవల్ల ఎజెండాలో అంశం చేర్చవలసి వచ్చిందని సమాధానం చెప్పారు. తదుపరి మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు గరికిముక్కు చంద్రబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీకి సంబంధించిన చెరువుల దక్కించుకోవడానికి పాటదారులు ఎందుకు రావడం లేదని అధికారులను ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ ఆర్ఐ మాధానం చెబుతూ గుర్రపుడెక్కతో నిండి ఉండటం వల్ల రావడం లేదని అందుకే దాన్ని తొలగించిన తర్వాత ఎజెండాను అంశాన్ని చేర్చడం జరిగిందని అన్నారు. దీంతో గరికముక్కు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని చెరువులను వాటి విస్తీర్ణాలను సర్వే చేయించి ఏమైనా ఆక్రమణలు ఉంటే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ చెరువుల లీజులు ఆగిపోవడం వల్ల పురపాలక సంఘా ఆదాయానికి గండి పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ చెరువుల సర్వే పై ఎన్నిసార్లు అడిగిన సరైన సమాధానం రాలేదని చంద్రబాబు వాపోయారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న సర్వేయర్‌కు అర్జీ పెట్టామని సంవత్సరం కాలమైన ఆయన రాలేదని వాపోయారు. టిపిఓ సమాధానం పై ఆగ్రహించిన కౌన్సిల్ సభ్యుడు సర్వేయర్ రాకపోతే ఎందుకు రావటం లేదని తాసిల్దారును ప్రశ్నించే పని మీకు లేదా అని అడిగారు. అనంతరం మరొక కౌన్సిల్ సభ్యుడు సిరివెళ్ల జయేశ్ మాట్లాడుతూ తన వార్డులోకి సమస్యలపై తెలుసుకునేందుకు కమిషనర్ వస్తే తనకు ఎటు వంటి సమాచారం ఇవ్వటం లేదని అలా కౌన్సిల్ సభ్యునికి ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవ్వాలా వద్దా అని ప్రశ్నించారు. సమస్యలపై వచ్చిన అతను అవార్డు కౌన్సిల్ సభ్యుని సమా చారం ఇవ్వక పోవటమే కాకుండా వేరే వ్యక్తులను కలిసి ఒక డ్రైనేజీ సమస్యపై ఏ ఈ నీ ప్రశ్నించటం జరిగిందని దానికి సంబంధించిన ఫోటో ప్లే కార్డు కౌన్సిల్ సమావేశంలో చూపిస్తూ ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సాధారణ విధులలో భాగంగా వచ్చానేగాని తమను ఏ విధముగా కించపరిచే విధముగా అనుకోవద్దని అన్యత భావించవద్దని సభాముఖంగా క్షమాపణ చెబుతు న్నానని తెలిపారు. ఇకపై తప్పక అందరి కౌన్సిల్ సభ్యులకు సమాచారం ఇచ్చే వస్తానని పేర్కొ న్నారు. సభ అనంతరం ప్రజా ఆరోగ్య దృష్ట్యా మున్సిపల్ కమిషనర్ అన్ని వార్డుల్లో తెల్లవారు జాము నుండి పర్యటిస్తున్నారని ఆయన పనితీరు భేష్‌గా ఉందని కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాద్ పేర్కొన్నారు. అంతేగాక ఎజెండాలు అంశాలలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకుని కలిసి పనిచేద్దా మని ప్రజా సమస్యలు తీరుద్దామని సభా మర్యాదలు పాటిద్దాం అని సభ్యులందరిని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామయ్య టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ శానిటేషన్ విభాగం అధికారులు ఆర్ఐ వైస్ చైర్మన్‌లో కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నందిగామ మున్సిపాలిటీ టీడీపీ కైవసం కాబోతుంది

### గత ఐదేళ్లు మభ్యపెట్టిన వైసీపీకి ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పారు

**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్ :** రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండవ వార్డు కౌన్సిలర్ తానూరి రాము పార్టీని వీడి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో పట్టణ పార్టీ నేతల నేతృత్వంలో తంగిరాల సౌమ్య పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా నిర్ణయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తున్నారని అన్నారు. గత ఐదేళ్లు వైసిపి మాయమాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చారని, అభివృద్ధి ఏమీ చేయకుండా లేని వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం పై మాయ మాటలు చెప్పిన వారిని ప్రజలు ఛీత్కరించారని అన్నారు. అందుకే ఊహించని భారీ విజయంతో అటు రాష్ట్రంలో, ఇటు నందిగామ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో ప్రజలు ఆదరించి గెలిపించారని అన్నారు. ప్రజల నమ్మకాలకు అనుగుణంగా కూటమిపాలన ఉంటుందని పేర్కొన్నారు. కూటమితోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి వైసీపీ కౌన్సిలర్లు సైతం పార్టీని వీడి తమతో భాగస్వామ్యం అవుతున్నారని వివరించారు. త్వరలో నందిగామ నగర పంచాయతీని కూటమి కైవసం చేసుకోబోతుందని తెలిపారు. వైసీపీ కౌన్సిలర్లు పార్టీ జాయినింగ్ల విషయంలో కీలక పాత్ర పోషిస్తున్న పట్టణ పార్టీ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షపాతి చంద్రబాబు

### టీడీపీ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్



**నందిగామ, జులై 31, మేజర్ న్యూస్:** పేద మధ్యతరగతి ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ద్వారా పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని టిడిపి మండల అధ్యక్షులు వీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రిక విలేకరుల తో మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయ నుందని పేద మధ్యతరగతి వారి కోసం నాలుగు లక్షల రూపాయల ఇట్టి నిర్మాణానికి అందజేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఎన్నికల హామీలు భాగంగా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ పోతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయానికి నాంది పలికిందని హౌస్ ఫర్ ఆల్ అనే విధానంతో ప్రభుత్వం ముందుకి సాగుతుందని అన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటికల నెరవేరాలని ఉద్దేశంతో 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీఎంఏవై కింద కేంద్రం వాటా 1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటగా గ్రామీణ ప్రాంతాల వారికి 50 వేలు పట్టణ ప్రాంతాల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని తద్వారా 12 లక్షల మందికి గతంలో లబ్ధి చేకూరిందని అన్నారు. పేదలకు అందరికీ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన పట్టాలు మాత్రమే ఇస్తాం ఇల్లు మీరు కట్టుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పారని ఆరోపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.



## బెరాక ప్రార్ధన మందిర వ్యవస్థాపకులకి ఘన నివాళి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బెరాక ప్రార్ధన మందిర వ్యవస్థాపకులు బట్లం కి సత్యనారాయణ భౌతిక గాయానికి జనసేన పాల్గొన్నారు. నాయకులు నివాళులర్పించి వారి కుమారులు కిరణ్ పాల్‌ను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ బీసీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన నగర అధ్యక్షుడు గడ్డంరాజు, నాయకులు కర్రి మహేష్, పాల సురేష్, జనసేన పాల్గొన్నారు.

## ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బ్రాహ్మణ సేవా సంఘం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేయించాలని పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ వల్లభనేని బాలసౌరి కి మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం పరాస్‌పేటలో జరిగిన బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు, హిందూ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏ ఆర్ కె మూర్తి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సేవలందించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర ఎంతో పట్టుదలతో ఉన్నారని అన్నారు. కనీసం మున్సిపాలిటీలో మెజార్టీ వైకాపా కౌన్సిలర్లు ఈ విషయాన్ని ఇప్పటికైనా గుర్తించి వైకాపా కార్పొరేటర్లు మచిలీపట్నం నగరపాలక సంస్థలో పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం కౌన్సిల్ తీర్మానం చేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలను తీర్చాల్సిన బాధ్యత వైకాపా కార్పొరేటర్ల పై కూడా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు, కార్యవర్గ సభ్యులు, పి. వి. ఫణి కుమార్, ముపర్తి సుబ్రమణ్యం, జమ్మలమడక సేతురామయ్య కానుకొలను ఫణి కిరణ్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్డీఏ ద్వారా ఉపాధి అవకాశాలు

### మండల పరిధిలోని నిరుద్యోగ యువతి యువకులకు మంచి అవకాశం

### వెలుగు ఎపియం భాస్కరరావు



**కంచికచర్ల జూలై 31 మేజర్ న్యూస్ :** ఉద్యోగ అవకాశాలు కొరకు ఎదురు చూస్తున్న యువతి యువకులకు డి ఆర్ డి ఎ నుండి ఉపాధి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని వెలుగు ఏపీఎం భాస్కరరావు తెలిపారు ఈ ప్రక్రియ డి ఆర్ డి ఎ,, స్థానిక వెలుగు కార్యాలయంలో అప్లికేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ చదువు కొని ఉద్యోగ అవకాశాలు కొరకు ఎదురు చూస్తున్న యువతి యువకులకు డి ఆర్ డి ఎ ద్వారా మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని కులాలు వారికి, ఎవరు అయితే ముందుకు వచ్చి స్టాడఫ్ ఇండియా,, ముద్ర పి ఎం ఇ జి పి పథకాలు బ్యాంకు లు ద్వారా ఋణాలు పొందుటకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు వీటి ద్వారా తీసుకున్న ఋణాన్ని బట్టి 35 శాతం నుంచి 45 శాతం వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పథకం ద్వారా కనీసం 10 వేల మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో డి ఆర్ డి ఎ వారు ఈ అవకాశాన్ని కల్పించారు. ఈ పథకాలకు అప్లై చేయాలి అనుకొనే వారు స్థానిక వెలుగు కార్యాలయంలో అప్లికేషన్ ఇవ్వడం జరుగుతుంది, అవసరమైన ట్రైనింగ్ ఆన్ లైన్ అప్లికేషన్, పథకాలకు అవసరమైన డిపిఆర్ అన్ని మండల వెలుగు కార్యాలయంలో ఆగస్టు నెలలో 03-08-24 నుండి 07-98-24 వరుకు జరుగుతాయన్నారు. పూర్తి వివరాలకు స్థానిక వెలుగు కార్యాలయంలో తెలుసుకోవలసినదిగా భాస్కర్ తెలిపారు.

# పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ నేర సమీక్ష





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా పోలీసు అధికారులతో బుధవారం జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవు అని అన్నారు. గంజాయి, సేవించే వారిపై ప్రత్యేక నిఘా. యువత మత్తు బారిన పడకుండా విద్యాలయాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే కాలేజీల వద్ద పెద్దపెద్ద హోడింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి ఒక్క పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా కృషి చేయాలని తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న కేసులలో సమగ్ర దర్యాప్తు చేసి, మహిళా సంబంధిత నేరాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయం లోపల బాధితులకు న్యాయం అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేరసమీక్షా సమావేశంలో చర్చించారు. మహిళలకు సంబంధించిన ఏ విషయమైనా సీరియస్గా తీసుకోవాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించే విషయంలో అందరూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. వివిధ వర్గాల మధ్య గొడవలకు సంబంధించిన సమాచారం రాగానే అధికారులు హుటాహుటిన తరలి వెళ్లి అక్కడ గొడవ సద్దుమణిగేలా చేయాలని, విషయం ఎంత చిన్నదైనప్పటికీ తగినన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అట్టి విషయంలో గ్రామ పెద్దల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అయిన మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులను మొదటి ప్రాధాన్యంగా స్వీకరించి వాటిని త్వరతగతిన వెతికి పట్టుకోవాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్ వి డి ప్రసాద్, డీఎస్పీలు అబ్దుల్ సుభాన్, మురలీధర్, జై సూర్య, శ్రీకాంత్, సుభాష్, నాగరాజు, రమేష్, ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఉ.5గం.లకే ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ ప్రారంభించాలి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ ఆగస్టు 1వతేదీ ఉ.5గం.లకే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు నెలకు 2,40,939 మంది లబ్ధిదారులకు రూ.102.16 కోట్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు. సచివాలయ ఉద్యోగులతో ఆగస్టు 1వతేదీ ఉదయం 10 గంటల లోపు 90 శాతం పైగా పంపిణీ పూర్తిచేసేలా ప్లాన్ చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని, ఆ ప్రకారం ఉదయం 5 గంటలకే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని, లబ్ధిదారుల ఇళ్ళ వద్దే పింఛన్లు అందజేయాలన్నారు. ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి, ఇన్చార్జి సిబ్బందిని నియమించి, ఉదయం 3 గంటలకే విధులకు వచ్చి వేకప్ కాల్స్ చేసి, సచివాలయ సిబ్బందిచే పింఛన్ల పంపిణీ పర్యవేక్షించాలని, మున్సిపల్ ప్రాంతాల్లో కొన్ని సచివాలయాలను క్లస్టర్స్ గా ఏర్పాటు చేసుకుని, పింఛన్ల పంపిణీలో ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా పర్యవేక్షించాలన్నారు.

డిస్బర్స్మెంట్ అధికారులు ఈరోజు బ్యాంకులు నుండి నగదు డ్రా చేసి క్షేత్రస్థాయి సిబ్బందికి పంపిణీ చేయాలన్నారు. పింఛన్ల పంపిణీలో గత నెలలో కొన్ని మండలాల్లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, పింఛన్ల పంపిణీలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో ఉత్తమ ప్రగతి సాధించిన మొదటి 10 సచివాలయ సిబ్బందికి, మొదటి ముగ్గురు కమిషనర్లకు ప్రశంస లేఖలు అందిస్తామన్నారు.

డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్ పాల్గొన్నారు.

# గత వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేయకుండా పోయాయి







### ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటికి మరమ్మతులు చేసి నీటిని విడుదల

### లబ్ధిదారులకు ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు 1వ తేదీ ఇంటివద్దే 100 శాతం పంపిణీ

### ఉస్తేపల్లి, కాసరబాద స్కీం ల ప్రారంభించి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**చందర్లపాడు, జులై 31, మేజర్ న్యూస్:** మండలంలోని ఉస్తేపల్లి, కాసరబాద పంపింగ్ స్కీం ల నుండి నీటిని విడుదల చేశారు. ముందుగా ఎత్తిపోతల పథకాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు ఇరిగేషన్ అధికారులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణా నీటికి హారతి ఇచ్చి పంపులను ప్రారంభించారు. ముందుగా కృష్ణానదికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేయకుండా పోయాయని, మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటికి మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వానా కాలం సాగుకు రైతులు సిద్ధమయ్యారని, వారికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అంకితం ఇచ్చే విధంగా కార్యాచరణలు రూపొందిస్తామన్నారు. దాములూరు - వైకుంఠపురం పనులను చంద్రబాబు నాయుడుకి ఆలోచనలో ఉన్నట్లు తెలియజేశారు. 1వతేదీన ఉదయం 5-30 గంటలకు గ్రామస్థాయిలో కూటమి నేతలు, అధికార సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి 6 గంటలకే పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. అంతకుముందు బొబ్బిళ్ళపాడు చెరువు కాలువ పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ నేతలు, పెద్ద ఎత్తున రైతన్నలు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం...

# ఎంహెచ్ రెహమాన్ సేవలు అద్వితీయం



**ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగం**

**విజయవాడ మేజర్ న్యూస్ :** విధుల పట్ల నిబద్ధత, అంకితభావం, సామరస్య పూర్వక వ్యవహార శైలి వంటి మంచి లక్షణాలు కలిగిన జిల్లా ఖజానా శాఖ ప్రధాన అధికారి మహమ్మద్ హబీబుర్ రెహ్మాన్ వంటి ఉద్యోగులు ప్రభుత్వంలో బాధ్యత నిర్వహించిన ప్రతి శాఖలోనూ ఎంతో చిత్తశుద్ధితో అందించిన సేవలను నేటి తరం ప్రభుత్వ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ఎన్జిజిఓ సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. జిల్లా ఖజానా శాఖ ప్రధాన అధికారిగా బాధ్యతలు నిర్వహించి రిటైర్ అయిన రెహమాన్ వీడ్కోలు కార్యక్రమం గాంధీనగర్ లోని ఎన్జిజీవో హోమ్ లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యత నిర్వహించడం ఎంతో కష్టమైన ప్రక్రియ అన్నారు. ఖజానా శాఖలో బాధ్యతలు ఎంతో సమయమనంతో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అటువంటి శాఖలో ఎటువంటి వివాదాలు లేకుండా ఎంతోమంది ఉన్నతాధికారుల మన్ననలు పొందడం రెహమాన్ కి మాత్రమే సాధ్యమైందన్నారు. ఖజానా, లెక్కల శాఖ సంచాలకులు డాక్టర్ ఎన్. మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలో బాధ్యతలు నిర్వహించిన రెహమాన్ ప్రతి శాఖలోనూ తనదైన పనితీరుతో, క్రమశిక్షణతో కింది స్థాయి ఉద్యోగులతో సైతం ఎంతో గౌరవప్రదంగా వ్యవహరించే వారని కొనియాడారు. ఎంతోమంది విశ్రాంత ఉద్యోగులతో చాలా మర్యాదకరమైన ప్రవర్తన ద్వారా ఖజానా శాఖలో పేరు ప్రతిష్టలు పొందిన అధికారిగా రెహమాన్ అందించిన సేవలు ఖజానా శాఖ ఉద్యోగులు చిరకాలం గుర్తుంచుకుంటారన్నారు. రెహమాన్ దంపతులను అతిధులు గజమాలతో సత్కరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఖజానా విభాగం ఉద్యోగులు, ఉన్నతాధికారులు, ఖజానా విభాగం సంఘ నాయకులు రెహమాన్ సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు నాయక్, డిఎస్ఎన్ రెడ్డి, ఎస్. రవికుమార్, వి. సుబ్రహ్మణ్యం, పి. కిరణ్ కుమార్, గోపాల్ సింగ్, దాలినాయుడు తదితరులతో సహ రాష్ట్రంలోని జిల్లాల్లో చెందిన ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడకు ఆదరణ పెరిగింది



**గన్నవరం, జూలై 31, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం ప్రసాదం పాడులోని సెంట్ ఆన్స్ సీబీఎస్ఈ పాఠశాలలో బుధవారం సాయంత్రం కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలను ఘనంగా నిర్వహించినట్లు కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘ కార్యదర్శి గోగులమూడి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఎంపికైన విద్యార్థులు చిత్తూరు జిల్లా కుప్పంలో ఆగస్టు 10, 11 వ తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి సుమారు 150 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. అక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన జట్టు నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహిస్తారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని రాష్ట్రంలో ప్రతి జిల్లాలను ప్రతి గ్రామంలోనూ విద్యార్థులు షూటింగ్ బాల్ క్రీడను ఆడుతున్నారని అన్నారు. ఈ పోటీలకు పరిశీలకులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నూతలపాటి జగదీష్ పాల్గొన్నారు. జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు షూటింగ్ బాల్ క్రీడలో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు. అలాగే రాష్ట్రానికి జిల్లాకి కూడా కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అరుణ మేరీ, వ్యాయామ ఉపాధ్యాయులు జలసూత్రం వెంకట్రావ్, యు ఎఫ్ ఓ అధినేత బొల్లెద్దు బాగరాజు, పీఈటీ లు తాటి శెట్టి స్వామి, కవిత, లక్ష్మణరావు దివ్య, పవన్, శ్రీలత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బిసి బాలుర వసతి గృహాన్ని మంగళవారం రాత్రి ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తపరిచి వసతి గృహంలోని మౌళిక సదుపాయల పరిస్థితులను పరిశీలించి విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం వెనుక వైపున పెద్ద మురుగు కాలువను తలపించేలా మురుగు తిష్టవేసి ఉండటం, దోమలకు నిలయంగా ఉందని ఈ మురుగు వలన విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని వెంటనే సంబంధిత అధికారులు వసతి గృహం వెనుక వైపున బుసకతో మెరక తోలించాల్సిన అవసరం ఉందని, ఈ మురుగు ప్రాంతంలో ప్రతి రోజు శ్రద్ధ తీసుకుని బ్లీచింగ్, దోమల మందు పిచికారి చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. విద్యార్థుల బాత్రూమ్‌లు, వాటర్ ట్యాప్‌లు ఏర్పాటు చేసి వసతి గృహం చుట్టూ ప్రహరి గోడ ఏర్పాటు చేయాలని వసతి గృహానికి కావలసిన మౌళిక సదుపాయాలు ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ దృష్టిలో పెట్టడం జరిగిందని, ఆయన స్పందించి త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని వసతి గృహాలలోని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మండలి చెప్పినట్లు రాయపూడి చెప్పారు. ఎన్డిఏ ప్రభుత్వంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేసిన వసతి గృహాల్లోని విద్యార్థులకు కావలసిన మౌళిక సదుపాయల విషయంలో శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమాల్లో పాఠశాలల పైన దృష్టి పెట్టారే తప్ప ఇటువంటి బిసి, ఎస్.సి వసతి గృహాల పరిస్థితులను చక్కదిద్దకపోవడం బాధాకరం అన్నారు. ఈ వసతి గృహ అధికారులు విద్యార్థులను తమ పిల్లలుగా భావిస్తూ వారి అవసరాలను తీర్చాలని కోరినట్లు చెప్పారు. వసతి గృహాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తెలియచేయాలని త్వరలోనే అన్ని సమస్యలు నూతన ప్రభుత్వం పరిష్కరిస్తుందని రాయపూడి అన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించుకోవటం అందరి బాధ్యత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించటం సామాజిక బాధ్యతగా అలవరచుకోవాలని స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డిఆర్కె ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు కోరారు. బుధవారం 3190వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా హైవేకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. స్వచ్ఛ కార్యకర్తలు హైవేకి ఇరువైపులా మొక్కలు నాటగా, ట్రస్ట్ ఉద్యోగులు వాటికి రక్షణగా కంపకట్టారు. వర్షాకాలంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని వైద్య దంపతులు కోరారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటం ద్వారా ప్రాణదాతలు కావాలని లయన్స క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్(బ్లడ్ క్యాంప్స్) టి.సాంబశివరావు సూచించారు. స్థానిక శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ, రక్తదానం ఆవశ్యకత, ఏడాదిలో ఎన్నిసార్లు రక్తదానం చేయవచ్చు, ఏయే వయసుల వారు రక్తదానం చేయవచ్చు తదితర అంశాలపై యువతకు అవగాహన కల్పించారు. స్వచ్ఛంధ రక్తదాన ఉద్యమాన్ని యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రమేష్బాబు, చల్లపల్లి లయన్ క్లబ్ అధ్యక్షులు రాయపాటి రాధాకృష్ణ, ఇంగ్లీష్ అధ్యాపకులు కె.సురేష్బాబు పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్కూల్‌ను తనిఖీ చేసిన ప్రిన్సిపాల్ సెక్రటరీ



**గన్నవరం, జూలై 31, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం కేసరపల్లి ప్రి స్కూల్ ను బుధవారం స్త్రీ శిశు సంక్షేమ ప్రిన్సిపుల్ సెక్రటరీ సూర్య కుమారి కేసరపల్లిలోని స్నేహపురి కాలనీ అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసారు, లబ్ధిదారులకు ఇచ్చే సరుకుల నాణ్యత పరిశీలించారు, యాప్ లో ఏ విధంగా ఎంటర్ చేస్తారు అనే విషయాలు పరిశీలించారు, ప్రి స్కూల్ సిలబస్ ప్రకారం జరుగుతుందా, లేదా అని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి యు సువర్ణ, సిడిపిఓ పి.వెంకటలక్ష్మి, సూపర్వైజర్ సిహెచ్ నాగ పద్మావతి, టీచర్ యు స్వప్న పాల్గొన్నారు.

## గన్నవరం డీఎస్పీ జయ సూర్య బదిలీ



**గన్నవరం, జూలై 31, మేజర్ న్యూస్ :** గన్నవరం డీఎస్పీ జయ సూర్యను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జయ సూర్యను భీమవరం ఏసీపీగా బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. గన్నవరం డీఎస్పీగా 2022లో జయ సూర్య బాధ్యతలు స్వీకరించారు. గన్నవరం సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఎలక్షను ఎటువంటి వివాదాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతాయి



**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది**

**ప్రజా ప్రయోజనానికి అవసరమైన మరిన్ని పథకాలను కూడా ప్రవేశపెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**

**కొనకళ్ళ నారాయణరావు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతాయి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది అని కొనకళ్ళ నారాయణరావు అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ 2029 నాటికల్లా శాశ్వత గృహ వసతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. బుధవారం టిడిపి మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ రానున్న 100 రోజులలో 1.25 లక్షల గృహాల నిర్మాణం పూర్తిచేయాలని, ఏడాదిలో 8.25 లక్షల గృహాలను పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నూతన లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు కేటాయింపు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అర్హులందరికీ ఇళ్ళు కేంద్ర ప్రభుత్వం 4 లక్షల యూనిట్ వ్యయంతో ఇళ్లను వచ్చే ఏడాది నుండి మంజూరు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించే సర్వే చేపడతాం. బాబు హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలన్నీ కొనసాగిస్తాం.. అందులో భాగంగా నెలకి 4000 పెన్షన్ ఇస్తూ పెంచిన పెన్షన్‌ను మూడు నెలలది కూడా కలిపి 7000 రూ లను ఇవ్వటం కూడా జరిగిందన్నారు. రైతుల భూమి పాసుబుక్కుల మీద గత ప్రభుత్వం పెట్టిన వ్యక్తుల బొమ్మలను తొలగిస్తూ రాజముద్రను ఏర్పాటు చేయటం జరిగింది. విద్యకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్‌లో ఏ రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు లేకుండా విద్యా క్యాలెండర్ ఆవిష్కరణ, ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెట్టడం జరిగిందన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు తిరస్కరించిన ఇంకా బుద్ధి రాని వైసీపీ నేతలు సూపర్ సిక్స్ పథకాలు అమలు కావని, మాట్లాడటం సరికాదన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతాయని... సూపర్ సిక్స్ ఏ కాకుండా ప్రజలకు అవసరమైన అనేక పథకాలను అమలు చేయటానికి ఎన్‌డిఏ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కొనకళ్ళ నారాయణరావు అన్నారు. ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెట్టడం సంతోషదాయకమని జగనన్న విద్యా కానుక స్థానంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యార్థి మిత్ర జగనన్న గోరుముద్ద పథకానికి డొక్కా సీతమ్మ, మధ్యాహ్నం బడి భోజనం జగనన్న ఆణిముత్యాలు పథకం పేరును అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారంగా మార్పు చేయటాన్ని ఆయన స్వాగతించారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తినదాస్, జనసేన నాయకులు మాదివాడ రాము, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మాదివాడ నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి లంకె నారాయణ ప్రసాద్, నగర పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, జనసేన నగరపాటి అధ్యక్షులు గడ్డం నాగరాజు, గల్లా తిమోతి, కర్రీ మహేష్, చిట్టూరి యువరాజు, గుమ్మడి విద్యాసాగర్, పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్, పివి ఫణి కుమార్, పామర్తి నరేష్, తదితర ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

# టెండర్ల ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వివిధ శాఖల్లో అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఆ మేరకు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఉపాధి హామీ గృహ నిర్మాణం, టిడ్కో, విద్యుత్, పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణం సంబంధించి లే అవుట్‌లలో, టిడ్కో సముదాయాలలో మౌలిక సదుపాయాల కల్పన సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. లేఔట్లలో మెరక, అంతర్గత రహదారులు, విద్యుత్, తాగునీటి సౌకర్యం ఏర్పాటు పనులు, రిజిస్ట్రేషన్ అయిన గృహాలకు విద్యుత్ కనెక్షన్ల మంజూరు సమీక్షించారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో 2.11 లక్షల జాబ్ కార్డులు జారి చేయడం జరిగిందని, 59.11 లక్షల పని దినాలు కల్పించి, రు.154.13 కోట్లు కూలీల వేతనం చెల్లించినట్లు, కూలీల సరాసరి వేతనం రూ.260.78 చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కింద సీజన్లో, ఆఫ్ సీజన్లో చేపట్టే పనులపై ఆరా తీశారు. చేపట్టిన పనులు పరిశీలిస్తామన్నారు. ఉపాధి హామీ కింద రైతుల పొలాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసినప్పుడు వాటి గట్లపై కూరగాయల పెంపకం సాగు ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంచాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ ల అభివృద్ధి చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి, హౌసింగ్ పిడి ఇంచార్జ్ జీవి సూర్యనారాయణ, టిడ్కో పీడీ బి. చిన్నోడు, ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఇ మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన డ్రైనేజి సమస్య పరిష్కారంపై దృష్టి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ గ్రామ ప్రధాన డ్రైనేజి సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టినట్లు శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. బుధవారం సీతయ్యమ్మ హోటల్ వద్ద డ్రైనేజి మండలి అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గ్రామ ప్రధాన డ్రైనేజి సమస్యపై దృష్టి సారించినట్లు బుధవారం మండలి తెలిపారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ డిఈఈఈ పాలచర్ల సత్యనారాయణతో కలిసి అవనిగడ్డ డ్రైనేజి స్వరూప మ్యాప్‌ను మండలి పరిశీలించారు. కరకట్ట నుండి మండపం మీదుగా మురుగు కాలువ వరకు ఉన్న ప్రధాన డ్రైనేజిని సీతాయమ్మ హోటల్ వద్ద పరిశీలించారు. మురుగు ప్రవాహానికి అడ్డంకులు ఎదురవుతున్న ప్రదేశాలు మ్యాప్ ద్వారా సిబ్బంది వివరించారు. డ్రైనేజి అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు మండలి సూచించారు.జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు నియోజకవర్గానికి 20 కోట్లు కేటాయించిన నేపథ్యంలో డ్రైనేజిల అభివృద్ధికి 20 శాతం నిధులు కేటాయించినట్లు డిఈఈ సత్యనారాయణ వివరించారు. అవనిగడ్డ 7వ వార్డులోని కరకట్ట నుంచి సీతాయమ్మ హోటల్, ఎ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ మీదుగా మురుగు కాలువ వరకు ఉన్న డ్రైనేజి, సీతాయలంక డ్రైనేజిలు అభివృద్ధి చేసేందుకు ఎం.ఎల్.ఎ సూచనల మేరకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎతు భోగాది జగత్, పంచాయితీ ఈఓ తోట శ్రీనివాసరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టీఈఎం రాజు సేవలు అభినందనీయం

**మంచి పనితీరుతో అందరినీ మెప్పించారు : జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 31, మేజర్ న్యూస్ :** గత 38 ఏళ్లుగా విధి నిర్వహణలో అంకితభావంతో క్రమశిక్షణతో పనిచేసి అందరి మన్ననలు పొందిన టీఈఎం రాజు సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన పేర్కొన్నారు. విజయవాడలో ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా విశిష్ట సేవలందించిన టీఈఎం రాజు పదవీ విరమణ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా ఉంగుటూరు, గణపవరం, చింతలపూడిలో పనిచేసి.. డిప్యూటీ కలెక్టర్ హోదాలో విశాఖపట్నం, రాజమండ్రిలో పనిచేసి అనంతరం ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా పని చేసిన టీఈఎం రాజు ఏ హోదాలో ఉన్నా ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారంటూ వివిధ శాఖల అధికారులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం టీఈఎం రాజును కలెక్టరు సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో వి. శ్రీనివాసరావు తదితరులతో కలసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ కార్యాలయ సిబ్బంది, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోషులకు శిక్ష పడుతుందని నమ్మకం కుదిరింది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఇప్పటివరకు అంతుచిక్కని డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు విచారణ సీబీసీఐడీకి అప్పగించటం ద్వారా ఇప్పటికైనా దోషులకు శిక్ష పడుతుందనే విశ్వాసం లభించిందని డాక్టర్ శ్రీహరి తనయుడు డాక్టర్ కోట ప్రవీణ్ అన్నారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను కలిసిన డా. కోట ప్రవీణ్, డా.శ్రీహరి సోదరుడు కోట శ్రీధర్ రావు, బావమరిది బచ్చు వెంకటనాథ్, కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక మండలాలకు చెందిన పెద్దలు, డాక్టర్ కోట శ్రీహరి అభిమానులు ఎంఎల్‌ఏ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తన తండ్రి డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసు విచారణ ముందుకు సాగకపోవటం ఆవేదన కలిగించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, డీజీపీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకొనివెళ్లి సీబీసీఐడీ విచారణకు కృషి చేయటంతో ఈ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. విచారణ వేగవంతంగా చేసి దోషులకు సరైన శిక్ష పడేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కోట రాంబాబు, జనసేన సీనియర్ నాయకులు చన్నగిరి సత్యనారాయణ, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, నాయకులు పూతబోయిన సీతా రత్న సాయిబాబు, పూతబోయిన కరుణ కుమార్, చందన నరసింహారావు బచ్చు శ్రీహరి, లంకే యుగంధర్, కాగిత రామారావు, తోట రాం ప్రసాద్, కూరాకు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999